RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 14 బుధవారం సంపుటి : 28 సంచిక : 194




2 లో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

- ఎంపీపీ బండి లక్ష్మీదేవి



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,గృహం,గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఎంపీపీ బండి లక్ష్మీదేవి సూచించారు.ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రెండో రోజు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని పారిశుధ్యం పై శిక్షణ కార్యక్రమాన్ని మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షురాలు బండి లక్ష్మీదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా యం పి పి మాట్లాడుతూ వ్యక్తిగత స్థాయిలో, గృహ,కుటుంబ స్థాయిలో, సామాజిక

2 లో

# మంచి మనసు చాటుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని కొటారు చామంతి కి, శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామానికి చెందిన కొటారు చామంతి అనే విద్యార్థిని గుంటూరులో డిప్లొమా చివరి సంవత్సరం చదువుకుంటు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తన సొంత నిధులు 10 వేల రూపాయలు చెక్కును యర్రగొండపాలెం లోని తన కార్యాలయంలో వైసీపీ నాయకులతో విద్యార్థిని తల్లికి పంపిణీ చేయించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ






అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 13):

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని శ్రీ వివేకానంద విద్యాపీఠం నుండి విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ జెండా తో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ తిరంగా ర్యాలీని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నెల్లూరు విభాగ్ ప్రచారక్ నవీన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ తిరంగా ర్యాలీ వివేకానంద విద్యాపీఠం నుండి ప్రారంభమై పట్టణంలోని నాలుగు మాడవీధుల గుండా కొనసాగింది. విద్యార్థుల వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో పట్టణ పురవీధులు మారు మ్రోగాయి.. ఈ సందర్భంగా 77 సంవత్సరాల స్వతంత్రం లో దేశ ప్రజలందరూ ప్రతి ఇంటా జరుపుకునే గొప్ప పండుగ స్వాతంత్ర దినోత్సవమని, ప్రతి ఒక్కరూ తమఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకొని దేశ సమైక్యతను తెలియజేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెస్సెస్ సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ, పాఠశాల సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ అంజిరెడ్డి, ఏబీవీపీ నగర కార్యదర్శి పవన్ కుమార్, ఏవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశింద్ర,జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నారాయణ,వెంకటేశ్వర్లు, భాను తేజ, జనార్దన్ ,అశ్వద్ధామ,నాగేశ్వరరావు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు కు అడ్డంగా రెండు రాళ్ళు



## - ప్రమాదాన్ని తగ్గిస్తుందా? కొని తెస్తుందా?

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 13): పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో రోడ్డు మధ్యలో అడ్డంగా రెండు రాళ్లు వాహన చోదకులకుచికాకును కలిగిస్తున్నాయి. గతంలో డివైడర్ మాదిరిగా రోడ్డుకు మధ్యలో రాళ్లను పేర్చి ట్రాఫిక్ ను కాస్త క్రమబద్ధీకరించారు. లారీలు, బస్సులు ఆ రాళ్ళను తగిలి అవి పగిలిపోయి, చివరకు రెండు రాళ్లు మాత్రమే మిగిలాయి. ఇప్పుడు అది డివైడర్ గా ఉపయోగ పడకపోగా అనూహ్యంగావచ్చే వాహనాలకు అడ్డంగా ఉంటూ

2 లో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 13): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండు గ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనిజిల్లా కలె క్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకు వేదిక అ యిన పోలీసు పరేడ్ గ్రౌండ్ ను మంగళవారం ఆమె సందర్శించి ఈ దిశగా చేస్తు న్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తో కలిసి పరిశీలించారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

స్థాయిలో పారిశుధ్యం యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు.ఏపీ పంచాయతీరా జ్ చట్టంలోని పలు నిబంధనల గురించి డీఎల్డీవో సాయికుమార్ వివరించారు.ద రిమడుగులోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఎంపిడిఒ చ ందన మాట్లాడుతూ, వ్యర్థాల ప్రాసెసింగ్ కంపోస్ట్ ఎరువు తయారీని ఆచరణాత్మకం గా చూపించడానికి మార్కాపురం మండలంలోని మోడల్ ఎస్ డబ్ల్యు పిసి షెడ్ ద రిమడుగుకు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. తద్వారా తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించారు.రిసోర్స్ పర్సన్ కిషోర్ క్లాప్ మిత్ర కు పారిశుధ్య సామాగ్రి ప్రాముఖ్యతను ప్రస్తావించారు.మండల పరిషత్తు ప్రెసిడెంట్ యం పి డి ఓ, ఈఓపీఆర్ అండ్ ఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, దరిమడుగు సర్పంచ్ గౌతమి ఆధ్వర్యంలో జరిగిన క్షేత్ర పర్యటనలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శు లు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## రోడ్డు కు అడ్డంగా రెండు రాళ్ళు

మొదటి పేజీ తరువాయి

ప్రమాదాలను కొని తెచ్చే పరిస్థితి కనిపిస్తుంది. దోర్నాల బస్టాండ్ లో దోర్నాల, ఎర్ర గొండపాలెం, త్రిపురాంతకంవైపు వెళ్లే బస్సులు కొద్దిసేపు నిలబడతాయి. ఈ క్రమం లో ఇతర వాహనాలు సాఫీగా వెళ్లేందుకు అక్కడ డివైడర్ మాదిరిగా రాళ్ళను ఏర్పా టు చేశారు. అయితే కాలక్రమంలో అవి పగిలి పోవడం, మాయమై పోవడంతో ఇ ప్పుడు పరిస్థితి కాస్త ఇబ్బందికరంగానే మారింది. డివైడర్ లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుకుం టున్నారు.అలా కాని పక్షంలో ఉన్న రెండు రాళ్ళు ఎత్తివేస్తే కొత్త సమస్యలు ఏమి ఉ ండకపోవచ్చు అని కూడా వాహన చోదకులు అభిప్రాయపడుతున్నారు. మరి పోలీ స్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూద్దాం.

## అధ్వాన్నంగా నీటి ట్యాంక్



పాచిని చెత్తను తలపిస్తున్న గోరుగుంతలపాడు ఎస్ సి పాలెం నీటి ట్యాంక్



గోరుగుంతలపాడులో నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంక్

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగష్టు 13) : మండలంలోని సీతానాగులవరం పంచాయి తీ గోరుగుంతలపాడు గ్రామం లో గల ఎస్ సి పాలెం లో గల నీటి ట్యాంక్ పాచిని తలపిస్తూ ట్యాప్ లు కూడా లేకుండా అధ్వాన్నంగా మారింది.మరో ట్యాంక్ నిరుప యోగంగా ఉందిట్యాంక్ సమీపంలో చెత్తను తలపిస్తూ నీరు పట్టుకునేందుకు పాలెం ప్రజలు అవస్థలు పడుతున్నారని ఇకనైనా సంబంధిత పంచాయితీ కార్యదర్శి అధికారులు స్పందించి ట్యాంక్ ను శుభ్రపరచి, ట్యాప్ లు బిగించి చుట్టూ చెత్తను తొలగించేల చర్యలు తీసుకోవాలని ఎస్ సి పాలెం ప్రజలు కోరుతున్నారు.

## భాషా పునాది.. గణితాభివృద్ధి పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు లో గల ప్రభుత్వ బాలికల పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పాల్ ఆధ్వర్యంలో భాషా పునాది గణితాభివృద్ధి కార్యక్రమాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఎఫ్ ఎల్ ఎమ్ జిల్లా కో ఆర్డినేటర్ ఎమ్ సుబ్బారావు, ఎమ్ ఈ ఓ సుజాత, ఉపాధ్యాయులు కాశయ్య లు పాల్గొని విద్యార్థులకు జ్ఞానాభివృద్ధి, శారీరకాభివృద్ధి పై పిల్లలకు అవగాహన కల్పించే ప్రక్రియ లు చేసి చూపించారు. నూతన విద్యా విధానంలో భాగంగా బాషాభివృద్ధి, విత్తన దశ నుంచి మొక్క ఎలా పెంపొందుతుందో,పేపర్ కప్స్ తో పిరమిడ్ ఎలా చేయాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో సి ఆర్ పి మంచ ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటి పై జాతీయ జెండా ఎగరాలి

- అసెంబ్లీ ఇన్చార్జి నాగేశ్వరావు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగష్టు 13): హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 13నుం చి 15వ తేదీ వరకు ఏ పి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పీవీ శివారెడ్డి సూచనల మేరకు యర్రగొండపాలెం పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వరావు ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి యర్రగొండపాలెం మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ, బిజెపి గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ దేవసోత్ వెంకటేశ్వర్లు నాయక్, మేక్ ఇన్ ఇండియా జిల్లా కన్వీనర్ భద్రయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం రెడ్డి ప్రతాప్ రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా కోఆర్డినేటర్ సూరే ఆంజనేయులు, ఎర్రగొండ పాలెం మాజీ మండల అధ్యక్షులు అశోక్, ఎన్డీఏ కూటమి గోళ్ళ పెద్ద సుబ్బారావు, ఒంగోలు ఆదిరెడ్డి, సంజీవరెడ్డి, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గ్రంథాలయంలో ఎస్ ఆర్ రంగనాధన్ 132 వ జయంతి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్ ఆర్ రంగనాధన్ 132 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయంలో కొత్తగా వచ్చిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఏ పి టి డబ్లూ ఆర్ ఎస్ స్కూల్ విద్యార్థులతో గ్రామ పుర వీధుల్లో జాతీయ జెండాలు చేతబూని స్వాతంత్ర అమర వీరులను స్మరించుకుంటూ దేశ భక్తి నినాదాలతో కార్యక్రమం నిర్వహించారు. అలాగే చివరిగా గ్రంధపాలకురాలు కే.ఝాన్సీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండలానికి నూతనంగా విచ్చేసిన తహిసీల్ధార్ యం.హరిబాబును కలిసి వారిని శాలువాతో సన్మానించారు.


## గేదె ను ఢి కొట్టిన లారీ





- ప్రాణాపాయ పరిస్థితి లో గేదె
- లబో దిబో అంటున్న గేదె యజమాని

అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి లోని రాంనగర్ వద్ద అత్యంత వేగంగా వచ్చిన ఒక లారి గేదను ఢి కొట్టింది.గేదను ఢీకోట్టడంతో గేదకు నడుములు ,కొమ్ములు విరిగి ప్రాణాపాయ పరిస్దితిలో ఉంది.విషయం తెలుసుకున్న గేద యజమాని తన పాడిగేద బాధను చూసి విలవిల ఆడుతున్నాడు. గేదకు వైద్యం కొసం ప్రభుత్వ పశువైద్య సిబ్బంది సంప్రదిస్తున్నాడు.తనకు ఆ గేదే జీవనాదరం అని అది ఇటువంటి పరిస్దితులలో చూడటం బాధగా ఉందని విలపిస్తున్నాడు.




# అవయవ దానంతో ఆయువు పోద్దాం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...

అగ్ని న్యూస్, గిద్దలూరు: ఇటీవల తరచుగా అవయవ దానం గురించి వార్తలు వింటున్నాం. మరణించిన ప్రతి వ్యక్తి దహనమో.,లేక ఖననమో చేయడం చేస్తుంటాము. ఇది తరతరాలుగా మన సంప్రదాయం. అయితే ఇప్పుడున్న కాలంలో కొద్దిగా మార్పు వచ్చింది. అత్యవసర సమయాల్లో అవయవాలు దానం అన్నింటికన్న గొప్పదని భావిస్తున్నారు.ఒక్కరిగా పుట్టి పదిమందిలో బతికి ఒంటరిగానే పోతాము జీవితమంటే ఇదే అన్నది పాత కాలం నాటి మాట. ఒంటరిగానే పుట్టాము.. దీర్ఘాయుష్షుతో పది మందిలో బతుకుతాం.. మాకు మరణం లేదు.. మా కళ్లు చూస్తున్నాయి... మా గుండె కొట్టుకుంటుంది.. కాలేయం పని చేస్తోంది. ఊపిరితిత్తులు పని చేస్తున్నాయి.. ఇవీ శరీర అవయదాతలు నిరూపిస్తున్న సత్యాలు.ప్రస్తుతం మన దేశంలో చాలా మందికి రక్తదానం గురించి, నేత్రదానం గురించి మాత్రమే తెలిసి ఉంటుంది. కానీ అతి తక్కువ మందికి మాత్రమే వీటిపై సరైన అవగాహన ఉంది. వీటికి మించిన దానమే అవయవ దానము. ఒకప్పుడు అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న.. అనేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. అన్నదానానికి మించిన దానం మరొకటి ఉందని గుర్తించు కోవాలి. అదే అవయవ దానం. ఇదంతా అత్యాధునిక వైద్యం వల్ల మాత్రమే సాధ్యమయ్యే పని. ఇప్పుడిప్పుడు కొందరు అవయవదానం చేయడానికి ముందుకొస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తులకు అవయవ దాతలనుండి తీసుకున్న అవయవాలను అమర్చి వారి ప్రాణాలను కాపాడుతున్నారు.ఒక విధంగా చెప్పాలంటే మరణించిన వ్యక్తి జీవితం అక్కడితో ఆగలేదు.మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడు.కేవలం అవయవదాన మార్పిడి వల్లనే ఎంతో మంది ప్రాణాలను కాపాడటం సాధ్యమని వైద్యులు చెబుతున్నారు. కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియో, సిరలు ఇలా ఎన్నో అవయవాలను దాతలనుండి మార్పిడి చేయవచ్చు.బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే వారి అవయవాలను ఇతరులకు అమర్చవచ్చు. అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగి పొందే అవకాశం ఉంటుంది. దురదృష్ట వశాత్తు ఈ అవయవదాన మార్పిడి సంబంధించి అనేక అపోహాలు, గందరగోళం కారణంగా దాతల సంఖ్య తక్కువ అవుతోంది. ఒక్కదాతతో 8 మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకుపైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలుస్తుంది.ఆధునిక వైద్యం ద్వారా ఓ వ్యక్తి శరీర భాగాలను ఇతరులకు అమరిస్తే వారి ప్రాణాన్ని, జీవితాన్ని నిలబెట్టే ఒక అద్భుతమైన అవకాశం దొరుకుతుంది.అవయవ దానంపై ప్రజల్లో ఇంకా చైతన్యం పెరగాల్సిన అవసరం ఉంది. దేశంలో అవయవదాన మార్పిడిపై ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. స్వచ్ఛంధ సంస్థలు, కొంత మంది అభ్యుదయ వాదులు మాత్రమే అవయవాలను దానం చేసేందుకు ముందుకొస్తుంటారు. రాష్ట్రాల్లో జీవన్‌ధాన్ సంస్థలు ఉన్నా.. అది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఫలితంగా ఈ అవయవ దానాలపై అవగాహన కొరవడింది. ముున్ముందు అవయవదానాలు, వాటి మార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడు అవయవదానం చేసేందుకు ముందుకొస్తుంటారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చు. క్యాన్సర్ రోగులు సైతం కార్నియాను దానం చేయొచ్చు. మన భారతదేశంలో సుమారు లక్షన్నర మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కిడ్నీల కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికీ వారిలో కేవలం 3 వేల మంది మాత్రమే కిడ్నీ దాతలు దొరుకుతున్నారు. దీంతో దాదాపు 90 శాతం మంది దాతల్లేక పాడైన అవయవాలతో చనిపోతున్నారు. 25 వేల మంది కాలేయ మార్పిడి చేయించు కోవాల్సి ఉండగా వారికి 800 మంది మాత్రమే కాలేయ దాతలు దొరుకుతున్నారు. ఇలాంటి వారందరినీ కాపాడటం కోసం, వారి కొత్త జీవితాన్ని ఇవ్వటం కోసం మనం మన అవయవ దానాలు చేయాలి.మనం తుదిశ్వాస విడిచాకే మన శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కాబట్టి మనం చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తోంది. ఇందుకోసం మనం బతికున్నప్పుడే ఆర్గాన్ డోనర్ కింద పేరు నమోదు చేయించుకోవడాని ముందుకు రావాలని, మన శిధిల శరీరాన్ని పలువురుకు జీవితం కలిగించుటకు ఉపయోగ పడేలా దానం చేయాలని అందరికీ అవగాహన కల్పిద్దాం.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 13) : ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సంయుక్తంగా మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ కే వి కే కళాశాల విద్యార్థులు 40 మంది రక్తదానం చేశారు. మిగిలిన విద్యార్థులందరికీ గ్రూప్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ కే వి కే రక్తదాన సూచీని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను అభినందించిన టిడిపి జిల్లా కార్యదర్శి గుమ్మా గంగరాజు



అగ్ని న్యూస్, పెద్దారవీడు (ఆగష్టు 13) : మండల నూతన తహసీల్దార్ పి. శైలేంద్ర కుమార్ ను మండల తహసిల్దార్ కార్యాలయంలో టీడీపీ నాయకులు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు గుమ్మా గంగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షులు పాముల పోలురాజు , నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కోనంగి పాలంకయ్య ,బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాగాల ఈశ్వర్ కుమార్ , మండల నాయకులు పానుగంటి రంగస్వామి ,కర్రోల పాపయ్య తదితరులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో తో పలు అభివృద్ధి పనులపై ,భూ సమస్యలపై గుమ్మా గంగరాజు చర్చించారు.అనంతరం టిడిపి నాయకులతో కలిసి ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



### - ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగష్టు 13) : పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణంలో ఉన్న విశ్రాంత ఎన్జీవో భవనము నందు ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొొటికి రవీంద్రారెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, శివ, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. భవిష్యత్తులో యువత మంచి సమాజ సేవకులుగా ముందు ఉండాలని కోరారు. అప్పుడే ప్రపంచం దేశం కుటుంబం బాగు పడతాయన్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి సామాజిక కార్యకర్తలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్య ఫ్లెక్సీ వ్యవస్థాపకులు డాక్టర్ లొక్కు శరత్ బాబు, సంజీవిని ఆశ్రమం వ్యవస్థాపకులు ఓ రాజశేఖర్, మేమున్నాం సేవా సమితి రక్తదాత చల్లా అశోక్ రెడ్డి, ముళ్లపాడు హై స్కూల్ విద్యార్థి బాల కళాకారుడు తొలిచూరి సాయి, బ్లాక్ బెల్ట్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ కరాటే విజేత హేమలత, చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల బిజెపి రూరల్ అధ్యక్షులు కాకనూరి తిరుపాల్ రెడ్డి, కరాటే మాస్టారు శ్రీనివాసులు,కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి విశ్రాంత ఎన్జీవో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై దృష్టి సారించాలి

### - ఎంపీడీవో రాజ కుమార్




అగ్ని న్యూస్, పెద్దారవీడు(ఆగష్టు 13): మండలంలోని దేవరాజు గట్టు లో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో రాజుకుమార్ రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పారిశుధ్యంపై శిక్షణ నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ వ్యక్తిగత స్థాయిలో, గృహ,కుటుంబ స్థాయిలో, సామాజిక స్థాయిలో,సమాజ స్థాయిలో పారిశుధ్యం యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని పలు నిబంధనల గురించి ఎంపీడీవో రాజుకుమార్ వివరించారు. దేవరాజు గట్టు లోని ఎస్డబ్ల్యూపీసీ షెడ్లో క్షేత్ర సందర్శన నిర్వహించారు. వ్యర్థాల ప్రాసెసింగ్, కంపోస్ట్ ఎరువు తయారీని ఆచరణాత్మకంగా చూపించడానికి మండలంలోని మోడల్ ఎస్ డబ్ల్యు పిసి షెడ్ దేవరాజు గట్టు కు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించారు. క్లాప్ మిత్రకు పారిశుధ్య సామాగ్రి ప్రాముఖ్యతను ప్రస్తావించారు.ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సతీష్ ,పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఇసుక, మట్టి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్, ఒంగోలు(ఆగష్టు 13): జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా ను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఇసుక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా ను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవడం తో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇసుక రీచ్ లను సంబంధిత అధికారులు తరచుగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా కు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సహజ వనరులను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామస్థాయి లో వీఆర్వో, వీఆర్ఏలు, గ్రామ కార్యదర్శి, కానిస్టేబుల్ లేదా మహిళా పోలీస్ ఉంటారని, వారి సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ ల వద్ద అవసరం మేరకు సిసి టి వి లను ఏర్పాటు చేయాలని కలెక్టర్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి.. ఎన్ఫోర్స్మెంట్ చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ కు సంబంధించి ఎలాంటి అవసరం వున్నా తెలియజేయాలన్నారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా.. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు.

# తహసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన మండల పరిషత్ సిబ్బంది



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 13) : నూతనంగా బాధ్యతలు తీసుకున్న మార్కాపురం మండల తహసిల్దార్ చిరంజీవి ని మంగళవారం మర్యాదపూర్వకంగా మండల పరిషత్ సిబ్బంది కలిశారు. ఇందులో భాగంగా మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిపాలనాధికారి దూదేకుల ఖాదర్ తహసిల్దార్ ను శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. వారితో పాటుగా ఎయిర్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాస్, టైపిస్టు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూడిక తీయించారు...

# ఎత్తివేయడం మరిచారు..!



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 13) : ఇటీవల పట్టణంలోని తర్లుపాడు రోడ్డు లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలలో పారిశుద్ధ్య కార్మికుల చేత అధికారులు పూడికను తీయించడం జరిగింది. పూడికను తీయించారే గాని ఎత్తించడం మాత్రం మరిచారు. దీంతో రోజుల తరబడి ఆ పూడిక రోడ్డుపైనే ఉండిపోయి రోడ్డుపై వెళ్లే పాదచారులు వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేగాక ఇటీవల కురిసిన వర్షానికి తీసిన పూడిక మరలా కాలువలోకే వెళ్లిపోతుండడం గమనార్హం.

# 14 సంవత్సరములోపు పిల్లలందరూ తప్పక చదువుకోవాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఆగష్టు 13) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు వారి ఆదేశముల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీ లోని14 మంది బాలబాలికలు నివసిస్తున్న బాలసదనము ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి క్రమశిక్షణ గురించి గుడ్ బ్యాడ్ టచ్ గురించి సమాజంలోని దుర్బలత్వాన్ని గురించి వివరించారు. అంతేగాక రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉన్నాయని 14 సంవత్సరములోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని విద్యా హక్కు చట్టం గురించి, లీగల్ సర్వీసెస్ అథారిటీ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంట మనిషి వి పార్వతి బాయి, హౌస్ కీపర్ వై సుబ్బరత్నమ్మ, డి అనంతలక్ష్మి, హెల్పర్ ఒకటవ తంగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 14 మంది బాల బాలికలు పాల్గొన్నారు.






# గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా ఉండాలి


– ఎంపీపీ బండి లక్ష్మీ దేవి

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 13) :గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా ఉండాలి అని ఎంపీపీ బండి లక్ష్మీదేవి సూచించారు. ఎంపీపీ అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయం నందు మంగళవారం రెండో రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా గా చూడాలని సూచించారు.. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, వీధి దీపాలు, పారిశుద్ధ్యం,వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రణాళికలపై శిక్షణ ఇచ్చారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో చందన మాట్లాడుతూ ఏపీ పంచాయితీ రాజ్ చట్టం 1994, రాజ్యాంగంలోని నిర్బంధ నిబంధనలు పంచాయతీల్లో తప్పనిసరిగా 90 రోజుల్లో సాధారణ సభ నిర్వహించాలని, సొంత ఆదాయ వనరులు తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో సాయికుమార్ ఈఓపీఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఉత్సాహంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)